www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 8 నవంబర్ 2022



పేద మహిళపై వైసీపీ నాయకుడి దౌర్జన్యం

ప్రజాశక్తి-నాయుడుపేట

చిన్న పూరిపాకలో జీవనోపాధి కల్పించుకుని జీవనం సాగిస్తున్న పేద మహిళపై అధికార పార్టీ బడా నాయకుడు వెంటనే అక్కడ నుంచి ఖాళీ చేసి వెళ్లిపోవాలంటూ దౌర్జన్యానికి పాల్పడ్డ ఘటన నాయుడుపేట పట్టణంలో సోమవారం జరిగింది. ఐసీఐసీఐ బ్యాంకు వద్ద చేజర్ల చంద్రకళ అనే మహిళ గత కొంతకాలంగా పేదలకు ఐసీఐసీఐ బ్యాంకులో ఉచిత ఖాతాలు చేయిస్తూ జీవనం సాగిస్తోంది. రద్దీ ఎక్కువడంతో బ్యాంకు ఎదురుగా ఉన్న రోడ్డు పక్క మునిసిపాలిటీ స్థలంలో చిన్న పాక వేసుకుని అక్కడ పని చేసుకుంటుంది. సదరు వైసీపీ నాయకుడి ఆధీనంలో ఉన్న డీఎస్ఆర్ కళ్యాణమండపానికి వచ్చేవారి కార్ల పార్కింగ్ కోసం వెంటనే తొలగించి వెళ్లిపోవాలని ఆమెపై దౌర్జన్యం చేశారు. ఆమె వేడుకున్నా వినకుండా ఆమెతోపాటు ఆరేళ్ల బాబును దౌర్జన్యంగా తోసేశారని ఆవేదన వ్యక్తం చేసింది. సదరు వైసీపీ నేత అక్కడే కోట్ల విలువైన భూమిని ఆక్రమించుకుని అద్దెకిస్తున్నాడని.. చిన్న పాక వేసుకుంటే తనపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యే స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటోంది.

ప్రయోగం...చేసేద్దాం..!

బాలల సృజనకు ప్రయోగ వేదిక
30వ జాతీయ సైన్సు కాంగ్రెస్‌కు సన్నాహాలు
చిత్తూరు జిల్లా 'విజ్ఞానదీప్తి'లో తొలిసారిగా ఏర్పాటు
మార్గదర్శకాలు విడుదల -ఏర్పాట్లలో అధికారులు

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

బాలల్లో సృజనాత్మకత, విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచేందుకు ఉద్దేశించిన 30వ జాతీయ సైన్సు కాంగ్రెస్‌కు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు దీన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. జిల్లాలో దీన్ని 17వ తేదీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

బాలబాలికల్లో సృజనాత్మకత, విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచేందుకు నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్, రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సంయుక్తంగా జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్‌ను ప్రతి ఏటా నిర్వహిస్తున్నాయి. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో నమూనాల ప్రదర్శనలు నిర్వహించి, వీటిల్లో బహుమతులు ప్రదానం చేస్తారు. సమస్యలకు శాస్త్రీయ పరిష్కారానికి కృషి చేయడం, సమాజానికి ప్రయోజనం చేకూర్చే ఆవిష్కరణలకు ఈ వేదిక ఉపయోగపడుతుంది. కోవిడ్ కారణంగా రెండేళ్లు ఆన్‌లైన్‌లో వీటిని నిర్వహించారు. ఇప్పుడు ప్రత్యక్షంగా నిర్వహించనున్నారు. ఇది వరకు దీన్ని తిరుపతిలో మాత్రమే నిర్వహించేవారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా కేంద్రం వేదికగా ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 17వతేదీ స్థానిక విజ్ఞానదీప్తి స్కూల్‌లో ఏర్పాటు చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 200కు పైగా ప్రదర్శనలు ఇందులో ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఉత్తమ ప్రాజెక్టులు ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపుతారు. అక్కడి నుంచి జాతీయ స్థాయికి పంపుతారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రదర్శనలకు రూ.5వేలు, జాతీయ స్థాయికి ఎంపికైన వాటికి రూ.3వేలు ఇస్తారు. డిగ్రీ కళాశాల లెక్చరర్లు, నిపుణులు వీరిని ఎంపిక చేస్తారు.

అర్హులు ఎవరు..?

ఈ సైన్సు కాంగ్రెస్‌లో పాల్గొనేందుకు అర్హులను కూడా మార్గదర్శకాల్లో స్పష్టంగా తెలిపారు. ఇద్దరు బాల ప్రతినిధులతో కూడిన బృందాలు ఇచ్చిన అంశంపై ప్రాజెక్టులు చేయాలి. 10 నుంచి 17 ఏళ్ల లోపు విద్యార్థులు పాల్గొనొచ్చు. బడి మానేసిన వారు కూడా ప్రాజెక్టు చేపట్టొచ్చు. 10 నుంచి 14 ఏళ్ల వారు జూనియర్లుగా, 15 నుంచి 17 ఏళ్ల వారు సీనియర్లుగా పరిగణలోకి తీసుకుంటారు. ఇన్‌స్పైర్‌లాగా కాకుండా జీతీయ సైన్సు కాంగ్రెస్ పోటీల్లో పరిశోదన అంశానికి సంబంధించి ఫోటోలు, మ్యాప్‌లు, ప్రయోగ వివరాలు సిద్ధం చేయాల్సి ఉంటుంది. వంద మార్కులకు పోటీ ఉంటుంది. సరికొత్త ఆలోచనకు మరో 100 మార్కులుంటాయి. క్షేత్ర పరిశీలన, సమాచార సేకరణ, సర్వే పద్ధతులు, విశ్లేషణ సామర్థ్యం సృజనకు పదును పెట్టడం ద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలకు విద్యార్థులు పరిష్కారం కనుక్కొంటారు.

నాణ్యత పెరుగుతుంది : మోహన్‌రామ్, ఎపి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన మండలి కో-ఆర్డినేటర్

జిల్లా నుంచి విద్యార్థులు చేస్తున్న ప్రాజెక్టుల నాణ్యత బాగుంటుంది. ఉపాధ్యాయుల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే పర్యావరణ సమస్యలపై మంచి ప్రాజెక్టులు రూపొందించొచ్చు. ఈ సంవత్సరం ఎక్కువ ప్రాజెక్టులు వస్తాయని ఆశిస్తున్నాం.

గుర్తింపు లభిస్తుంది : విజయేంద్రరావు, డిఇఓ

బాలల సైన్సు కాంగ్రెస్‌లో ప్రదర్శించే ప్రాజెక్టులను తయారు చేయడంలో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు సమాజంలో గుర్తింపు లభిస్తుంది. విద్యార్థి దశ నుంచే పరిశోధనలపై దృష్టి సారిస్తే మరింత ప్రయోజనం ఉంటుంది

ఉపాధ్యాయుల చొరవ ముఖ్యం : ఆర్‌వి. రమణ, జిల్లా సైన్సు అధికారి

జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్‌లో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొనే ఉపాధ్యాయులే చొరవ తీసుకోవాలి. విద్యార్థులు సబ్జెక్టుల్లోని విషయాలతో పాటు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికిత సృజనాత్మకతతో పరిష్కారాలు చూపేలా నమూనాలు తయారు చేసేలా ప్రోత్సహించాలి.

పరిశోధనల ప్రాధాన్యం గుర్తించేలా : ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా కో-ఆర్డినేటర్

పరిశోధనకు ఉన్న ప్రాధాన్యం గుర్తించేలా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని రూపొందించాలి. పర్యావరణాన్ని కాపాడటంలో విద్యార్థుల పాత్ర కీలకం.

మైనింగ్‌కు అప్పగించేందుకు రెవెన్యూ కుట్ర

పట్టా భూములను 'ప్రభుత్వానివని' ఎలా ప్రకటిస్తారు?
గూడూరులో పూనుగుంటపాలెం రైతుల ధర్నా
సాగు పట్టాలివ్వాలని వ్యకాసం డిమాండ్

ప్రజాశక్తి - గూడూరు రూరల్

చిల్లకూరు మండలం మోమిడి రెవెన్యూ పరిధిలోని పూనుగుంటపాలెం రైతుల భూములను సిలికా మైనింగ్‌కు అప్పగించొద్దని, 'కార్పొరేట్ కంపెనీలకు' అప్పగించేందుకే భూములు ప్రభుత్వానివని ప్రకటించారని, ఇందులో కుట్ర దాగి ఉందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. గూడూరు ఆర్డీవో కార్యాలయం వద్ద వ్యకాసం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ డెబ్బై ఏళ్లుగా సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భూములకు పట్టాలున్నప్పటికీ ప్రభుత్వ భూములుగా ప్రకటించడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అనుమతులు ఇచ్చిన భూముల్లో మైనింగ్ వల్ల భూగర్భజలాలు అడుగంటి, సవక చెట్లు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారన్నారు. రైతులకు నీరు అందిస్తున్న పొన్న కాల్వ దెబ్బతిందన్నారు. రైతుల ఆధీనంలో ఉన్న భూములన్నింటికీ సర్వే చేసి వారికి పట్టాలు మంజూరు చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చిల్లకూరు మండల కార్యదర్శి ఎస్.ముత్యాలయ్య, రైతుసంఘం నాయకులు జోగి శివకుమార్, సిఐటియు నాయకులు పామంజి మణి, ఆర్.శ్రీనివాసులు, బివి రమణయ్య, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, రైతుల తరపున జయరామయ్య, మహేష్, వి.సుబ్బయ్య, కె.రామయ్య, వెంకయ్య, జయరామయ్య, సుబ్బరామయ్య, మణి, వీర రాఘవయ్య పాల్గొన్నారు.



గూడూరు ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న బాధిత రైతులు

జాయింట్ సర్వేకు ఆర్డీవో ఆదేశం

ధర్నా అనంతరం రైతులు ఆర్డీవో కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులతో సుదీర్ఘంగా చర్చించారు. రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. స్మశానాలను గుర్తించి వాటికి దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

'స్పందన' అర్జీలను సకాలంలో పరిష్కరించాలి: కలెక్టర్

తిరుపతి టౌన్ : 'స్పందన' కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధి లోపల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అన్నారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డి. కె బాలాజీ, డి ఆర్ ఓ శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం అర్జీలు 96 రాగా ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 76 ఉన్నాయి. సంబంధిత అధికారులకు బాధ్యత అప్పగించి వెంటనే పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.

మెరుగైన 'గ్రేడ్'కు సిద్ధంగా ఉండండి : వీసీ

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రతి శాఖ, విభాగం న్యాక్ పీర్ కమిటీ ముందుంచే ధ్రువపత్రాలతో సిద్ధంగా వుండాలని ఉపకులపతి ఆచార్య కె రాజారెడ్డి కోరారు. యస్వీయూ సెనేట్ హాల్లో సోమవారం జరిగిన యస్వీయూ ఆచార్యుల సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. గతంలో యస్వీయూ రాష్ట్రంలో 'ఏ' ప్లస్ గ్రేడ్ సాధించి ముందు వరుసలో నిలబడిన విధంగా ఈ సారి ఇంకా మెరుగైన గ్రేడ్ సాధించాలని కోరారు. క్యాంపస్ సుందరీకరణపై దష్టి పెట్టాలని అన్నారు. రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఏడేళ్ల భవిష్యత్ న్యాక్ గ్రేడ్ పైన ఆధారపడివుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో శౌచ సదుపాయాలు , అవస్థాపన సౌకర్యాలకోసం నిధులను కేటాయించామని , త్వరలో పనులు పూర్తి చేయడానికి అన్నిరకాల చర్యలు చేపడుతున్నామన్నారు. ఎస్వీయూ న్యాక్ సంచాలకులు ఆచార్య ఎం . శ్రీనివాసులు రెడ్డి పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఇప్పటి వరకు జరిగిన న్యాక్ ప్రక్రియను వివరించి , జరగవలసిన ప్రణాళికపై ఆచార్యులకు దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయ అధికారులు న్యాక్ పర్యటనకోసం ఆర్థిక, హార్దిక సహకారం పరిపూర్ణంగా అందిస్తున్నారన్నారు. ఏడు పాయింట్లలో విశ్వవిద్యాలయం ఏవిషయంలో ముందుంది, ఏ రంగాన్ని వద్ధి పరచుకోవలసిన అవసరముంది సవివరంగా తెలిపారు.

'చెవి'కెక్కని...సౌండ్ ఇంజినీర్లు..

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

'చెవికెక్కని సౌండ్ ఇంజినీర్లు' ఉన్నారనడానికి ఈ చిత్రంలో కనిపించే రహదారే ప్రత్యక్ష ఉదాహరణ. కట్టేటప్పుడు ఎలా కట్టారో సరే... కట్టిన తర్వాతనైనా.. విమర్శలు వచ్చిన తర్వాతనైనా సరిజేయడంలో ఉన్నతాధికారులకు గాని, ఇంజినీర్లకు గానీ చిత్తశుద్ధి లేదని చెప్పవచ్చు. ఏడాదంతా ఈ ప్రధాన రాష్ట్ర రహదారిలో మురుగునీరు నిలిచే ఉంటుంది.. 'స్వచ్ఛ భారత్' అని ప్రసంగాలు చేసే వారికి ఈ 'దుర్గంధ రహదారి' కనిపించదా? అనే అనుమానం రాక మానదు. 'స్మార్ట్'సిటీ ముందంజలో ఉండడానికి ఈ చెరువును తలపించే రహదారే ప్రత్యక్ష సాక్ష్యం..

'చిత్రంలో మీకు కనిపిస్తున్నది చెరువు అనుకుంటే తప్పులో కాలేసినట్టే... ఇది ఓ రాష్ట్ర ఆధ్యాత్మిక నగరములోనిది....స్మార్ట్ సిటీ అని చెప్పుకుంటున్న తిరుపతి కార్పొరేషన్‌లో ఉన్నది. నిత్యం జిల్లా పాలన అధికారి... ఇతర విభాగాల జిల్లా ఉన్నతాధికారులు, మంత్రులు ప్రజాప్రతినిధులు, టీటీడీ ఉన్నతాధికారులు, అంతెందుకు దేశ నలుమూలల నుంచే కాక విదేశాల నుంచి వచ్చే ప్రముఖులు నిత్యం తిరగాడే రహదారి అది. అదే రీతిలో తిరుగుతున్నారు తప్ప ఏ అధికారి గానీ ఏ ప్రజా ప్రతినిధి కానీ దాన్ని బాగు చేయాలని కనీసం ఆలోచించకపోవడం గమనార్హం. తిరుమల శ్రీవెంకటేశ్వరుడు నిలయమున్న తిరుమలకు

చెరువు కాదిది.. రాష్ట్ర రహదారి..!

ఉన్న ప్రాధాన్యత ప్రపంచవ్యాప్తంగా అంతా ఇంత కాదు. శ్రీవారిని దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది యాత్రికులు వస్తుంటారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వారు, తిరుచానూరు శ్రీ పద్మవతి అమ్మవారిని తప్పకుండా దర్శించుకుంటారు. తిరుపతి - తిరుచానూరు మార్గంలో శిల్పారామం వద్ద ఫ్లైఓవర్ కింద వర్షపు నీరు, డ్రైనేజీ వాటర్ పొంగడంతో ఆ మార్గం నిండుచెరువును తలపిస్తోంది. సుమారు రెండు మూడు నెలలుగా ఆ ప్రాంతంలో నీరు నిల్వ ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు. వాహనదారులు, పాదచారులు చెరువును తలపించే నీటిలోనే ప్రయాణిస్తూ, దుర్వాసన అనుభవిస్తూ ఉన్నారు. కొంతమంది ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోయి గాయాలైన సంఘటనలు ఉన్నాయి. ఈ మార్గం తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి ప్రధాన మార్గం కావడం గమనార్హం. ఇదే దారిన జిల్లా పాలన అధికారి కలెక్టర్, ఇతర జిల్లా ఉన్నత అధికారులు, తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ఈఓ, జేఈఓ, డిప్యూటీ ఈఓ, అధికారులు, పాలక మండలి సభ్యులు, టిటిడి ఉద్యోగులు నిత్యం ప్రయాణిస్తుంటారు. వీరే కాక రాష్ట్ర ఉన్నత అధికారులు సైతం రేణిగుంట విమానాశ్రయం నుంచి శ్రీవారిని దర్శించుకునేందుకు ఈ మార్గంలోనే వస్తుంటారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకునేందుకు ఇదే ప్రధాన మార్గం. అయినా సంబంధిత అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. స్మార్ట్ సిటీకి అభివద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో రహదారులు ఇలా ఉండటం సరైనది కాదని సంబంధిత అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని యాత్రికులు స్థానికులు కోరుతున్నారు.'

పాలీ క్యాబ్ వైర్లు సురక్షితం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

పాలీ క్యాబ్ గ్రీన్ వైర్లు ఎంతో సురక్షితమని చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నీలేష్ మలాని తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పాలీ క్యాబ్ సుప్రసిద్ధ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ ఇప్పుడు దేశంలో కేబుల్స్ వైయస్ ల్యాండ్ కేఫ్ ను మార్చుతూ తాజా టెలివిజన్ కమర్షియల్ ను విడుదల చేసిందన్నారు. దీని ద్వారా ప్రతి ఒక్కరి భద్రత సంక్షేమం కోసం తమ పాలిక్యాప్ గ్రీన్ వైర్లు ఉపయోగపడుతుందన్నారు. పాలీ క్యాబ్ వైర్స్ విభాగంలో వైవిధ్యమైన మార్కెటింగ్ అగ్రగామిగా నిలవడంతో పాటుగా విస్తత శ్రేణి ప్రశంసలను సైతం పొందుతుందన్నారు. ఎలాంటి ఇంటిలోనైనా మొత్తం విద్యుత్ వ్యవస్థకు వెన్నుముకగా వైరు నిలుస్తాయన్నారు . వినియోగదారులు సురక్షితమైన నాణ్యమైన సరసమైన ధరలకు లభించే పాలే క్యాబ్ వైర్లను వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఓగ్లీవి ఇండియా ఆఫ్ క్రియేటివ్ ఆఫీసర్ సుఖేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్
అధ్యక్ష కార్యదర్శులుగా అల్లెయ్య, ఎన్‌డి శ్రీనివాసులు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ (సిఐటియు అనుబంధం) తిరుపతి నూతన జిల్లా కమిటీ ఎన్నికయ్యింది. నాయుడుపేటలో జరిగిన ప్రథమ మహాసభలో నూతన అధ్యక్షులుగా ఎస్. అల్లెయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎన్ డి శ్రీనివాసులు, కోశాధికారిగా బి. శ్రీరాములుతో పాటు ఉపాధ్యక్షులుగా వి. నారాయణస్వామి, పి. మునిరాజ, సిహెచ్ అల్లయ్య, ఎస్. ముత్యాలయ్య, బి. ఎల్లయ్య, ఆర్. మునిశేఖర్, ఎ. నరసింహులు, సిహెచ్. శ్రీనివాసులు, డి. వేణు, సంయుక్త కార్యదర్శులుగా సీకే తిరుమలరెడ్డి, మహేష్, టి. దాసు, ఎం. గిరి, ఎంవి సుబ్రహ్మణ్యం, ఎస్. సురేష్, నాగరాజు, దామయ్య, బి. నారాయణ, సిహెచ్ లక్ష్మమ్మ, జి. వజ్రమ్మ, సుగుణమ్మ తదితరులు ఎంపికయ్యారు. బిల్డింగ్ కార్మికుల కొరకు ఉద్దేశించిన సంక్షేమ బోర్డు నిధులు వేల కోట్ల రూపాయలు ఇతర పనులకు మళ్లించారని, తిరిగి సంక్షేమ బోర్డుకు ఆ నిధులను జమ చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. తిరుపతి జిల్లాలోని బిల్డింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తిరుపతి జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించాలని, కార్మిక శాఖాధికారులు జోక్యం చేసుకొని హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ మహాసభ తీర్మానం చేసింది

55 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఎస్పి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శేషాచలం అటవీ రేంజ్ల పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక ప్రత్యేక కార్యదళం(టాస్క్ ఫోర్స్) బందాలు చాకచక్యంగా వ్యవహరిస్తూ 55 ఎర్రచందనం దుంగలు సహా తమిళనాడు రాష్ట్రానికి చెందిన ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఎస్పీ మేడా సుందరరావు తెలిపారు. సోమవారం తిరుపతి నగర పరిధిలోని కపిలతీర్థం వద్ద గల టాస్క్ ఫోర్స్ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి అన్నమయ్య జిల్లా, ఎస్సార్ పాల్యం సెక్షన్ రోల్లమడుగు బీట్ లోని పెద్దకోన అటవీ ప్రాంతంలో తమిళనాడుకు చెందిన రఘుపతి కుప్పు స్వామి స్మగ్లర్ ను అదుపులోకి తీసుకొని 105 కేజీలు గల ఐదు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారన్నారు. ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ రెడ్డి

మా మండూరు అటవీ పరిధిలోని నార్త్ ఫారెస్ట్ బీట్ లో గల కలివిలేటి కోన అటవీ ప్రాంతంలో 235 కేజీల 13 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారన్నారు. సానిపాయ బేస్ క్యాంప్ పరిధిలోని పెద్ద బురుజు నిషేధిత అటవీ ప్రాంతంలో ఆర్ఎస్ఐ రాఘవేంద్ర దొరస్వామి విజయ్ కుమార్ అనే స్మగ్లర్ ను అదుపులోకి తీసుకొని 5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారన్నారు. శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్ భాకరాపేట రేంజి నాగపట్ల ఈస్ట్ ఫారెస్ట్ బీట్ పరిధిలోని బుగ్గల కోన అటవీ ప్రాంతంలో ఆర్ఎస్ఐ విశ్వనాథ్ 235 కేజీల పది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట రేంజి ఎస్సార్ పాల్యం సెక్షన్ రోల్లమడుగు ఫారెస్టు బీటు పరిధిలోని పాయసేలు అటవీ ప్రాంతంలో కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఎస్ఐ ఎస్.కె అల్లీభాష తమిళనాడుకు చెందిన స్మగ్లర్ మల్లెగ తిరుమలై అదుపులోకి తీసుకొని 600 కేజీలు గల 22 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఈ ఐదు ఘటనల్లో 1359 కేజీల 55 ఎర్రచందనం దుంగలు, రొండు పిడిలేని గొడ్డళ్ళు, రొండు బ్యాగులను స్వాధీనం చేసుకొని ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల విలువ 75 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి రివార్డులను ఎస్పీ ప్రకటించారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారిని తెలంగాణా ఎంపి సురేష్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ఎదుట మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అన్నదమ్ముల స్ఫూర్తి నేటికీ కొనసాగుతోందన్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో హామీలను నెరవేర్చేలా కృషి చేస్తామన్నారు. మనుగోడు ఎన్నికల ఫలితాలు అభివృద్ధికి నిదర్శనమన్నారు. తెలంగాణాలో కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. సోమవారం ఉదయం విఐపి ప్రారంభ దర్శన సమయంలో వైకాపా ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, టిడిపి ఎంఎల్ఎ మద్దాలి గిరిధర్‌రావు, శ్రీ పీఠం వ్యవస్థాపకులు స్వామి పరిపూర్ణానంద సరస్వతి దర్శించుకున్నారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడటం తగదని, స్వామివారి ప్రధానం, క్షేత్రం యొక్క పవిత్రత, ఔనత్యాన్ని మాత్రమే వ్యక్తపరచాలని శ్రీ పీఠం వ్యవస్థాపకుడు అన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నాభిషేకం

క్యాంపస్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం మంచి నీళ్ల గుంట శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర శివాలయం నందు బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు వైభవోపేతంగా అన్నంతో, ఇతర ఆహార పదార్థాలతో అలంకరణ పూరిత 'అన్నాభిషేకం' జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సూర్యనారాయణ శర్మ, సుబ్రహ్మణ్యం శర్మ (మణి స్వామి) ఆధ్వర్యంలో నిర్వహించారు.

రసాయన శాస్త్రంలో రాజేశ్వరికి డాక్టరేట్

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర పరిశోధక విద్యార్థి టంకం రాజేశ్వరికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం.దామ్లా నాయక్ ప్రకటనలో తెలిపారు. ఆచార్య వెంకటాపురం పద్మావతి మార్గదర్శకత్వంలో " ఏ స్టడీ ఆన్ బయోలాజికల్ పొటెన్షియల్ హెటిరో సైకిల్స్ " అనే అంశంపై పరిశోధనా గ్రంధాన్ని సమర్పించినట్లు వెల్లడించారు.

ఏపీఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - క్యాంపస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా లోని చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గవర్నమెంట్ ఐటిఐ కళాశాల , పద్మావతి పురం, తిరుపతి(రూరల్) నందు పదవ తరగతి పాస్/ఫెయిల్ నుండి పీజి వరకు ఉత్తీర్ణత అయిన యువతి యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎన్. శ్యామ్ మోహన్ వెల్లడించారు. ఈ జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన14 బహుళ జాతీయ కంపెనీలలో దాదాపు 1000 ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాలో అర్హత సాధించిన యువతీ యువకులకు నెలకు కనీస జీతం 10వేల నుంచి 30వేల వరకు వివిధ రకాల కంపెనీలలో ఉద్యోగ నియామకాలు కల్పించబడును. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్ కార్డ్ జిరాక్స్, బయోడేటా ఫార్మ్ జిరాక్స్ సర్టిఫికెట్స్ తో తప్పని సరిగా తీసుకొని రావాలి. మరిన్ని వివరాల కోసం 8121585857, 9966601867 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

రైతుకు 'పీఎన్‌బీ కిసాన్‌' రుణాలు..!

- హామీ లేకుండానే రూ.50 వేలు సాయం
- తత్కాల్ పథకంతో అన్నదాతల్లో ఆనందం

అన్నం పెట్టే రైతన్నకు ప్రభుత్వం బ్యాంకుల్లో రుణాలివ్వడాన్ని సులభతరం చేసింది. బ్యాంకుల్లో రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా చెల్లించే రైతులకు ఎలాంటి హామీ లేకుండా రూ.50 వేలు రుణం ఇచ్చేందుకు అవకాశాలు కల్పిస్తున్నారు. పీఎన్‌బీ కిసాన్ తత్కాల్ పథకంతో అన్నదాతల్లో ఆనందం నెలకొంది.

ప్రజాశక్తి-బాలాయపల్లి

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది పంట పెట్టుబడులకు బ్యాంకు ద్వారా రుణాలివ్వడాన్ని సులభతరం చేసింది. ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు బ్యాంకులు వారి పరిధిలో క్రమం తప్పకుండా తీసుకున్న రుణాలు చెల్లించే రైతులకు ఎలాంటి హామీ లేకుండా రుణాలిచ్చేందుకు ముందుకొస్తున్నాయి. గతంలో రైతులు రుణాలు పొందాలంటే ఎన్నో నిబంధనలు ఉండేవి. పీఎన్‌బీ కిసాన్ తత్కాల్ లోన్ యోజన కింద పంజాబ్ నేషనల్ బ్యాంకు తీసుకొచ్చిన ఈ స్కీమ్ లో రైతులు వెంటనే రూ.50 వేల వరకు రుణం పొందొచ్చు. ఎలాంటి తనఖా లేకుండానే పెట్టుబడి కోసం అన్నదాతలు రుణాలు సులభంగా తీసుకునే అవకాశం కల్పించింది. రైతన్నలకు రుణం మొత్తం నేరుగా బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేస్తుంది. స్కీమ్ కింద లోన్ పొందాలని భావించే రైతులు వ్యవసాయ భూమి కలిగి ఉండాలి. కౌలు రైతులు ఈ రుణాలకు అర్హులే. రైతులు ..గ్రూపులుగా ఏర్పడిన రైతులు రుణాలను పొందొచ్చు. కిసాన్ క్రెడిట్ కార్డు కలిగిన రైతులు కూడా బ్యాంకు నుంచి రుణాలు తీసుకోవచ్చని బ్యాంకు అధికారులు తెలిపారు.

పట్టాదారు పాసుపుస్తకం ఉంటే చాలు

రైతు తనకున్న భూములకు సంబంధించి పట్టాదా రు పాసుపుస్తకం, 1బీ ఉంటే ఒక్కో రైతుకు గరిష్ఠంగా రూ.50 వేలు రుణం పొందొచ్చని బ్యాంకు అధికారులు తెలిపారు.

రైతులు గత రెండేళ్లుగా బ్యాంకులో తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తూ ఉండాల్సి ఉంటుంది. ప్రస్తుత రుణ పరిమితిలో 25 శాతం వరకు ..గరిష్టంగా రూ. 50 వేల వరకు రుణం పొందొచ్చు. తీసుకున్న రుణాన్ని ఐదేళ్లలోగా తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అర్హత కలిగిన రైతులు సమీపంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి పీఎన్‌బీ కిసాన్ తత్కాల్ లోన్ స్కీమ్ పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని బ్యాంకు అధికారులు వివరించారు.

అవగాహనతోనే 'క్యాన్సర్‌' నివారణ

ప్రజాశక్తి - క్యాంపస్

ప్రజలలో సమగ్రమైన అవగాహనతోనే క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని డాక్టర్ జనార్దన్ పేర్కొన్నారు. సోమవారం రేణిగుంట మండలం గుత్తివారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వారి సహకారంతో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పైన అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ డి. సాయి సుజాత అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాంబ, గౌరవ అతిథులుగా డాక్టర్ టి. జనార్దన్, డాక్టర్ పేరం రాగ ప్రియ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ క్యాన్సర్ పైన అవగాహన కలిగి ప్రాథమిక దశలోనే కొన్ని పరీక్షల ద్వారా తెలుసుకోగలిగితే ప్రాణాపాయ ముప్పు నుంచి తప్పించుకోవచ్చునని అన్నారు. ఇప్పుడు 15 సంవత్సరాలలో పిల్లలకు క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ కూడా వేస్తున్నారని ఇది ప్రతి ఒక్కరూ అవగాహనతో తమ పిల్లలకు వేయించి క్యాన్సర్ కు గురికాకుండా కాపాడుకోవాలని వెల్లడించారు. డాక్టర్ రాగ ప్రియ మాట్లాడుతూ క్యాన్సర్ మూడు రకాలని వీటిల్లో రొమ్ము క్యాన్సర్ మహిళలకు ఎక్కువగా వస్తుందని, సిగరెట్లు గుట్కా హాన్స్, పాన్ పరాగ్ వంటి వాటి ద్వారా మగవారికి, ఆడవారికి నోటి క్యాన్సర్ వస్తుందని, ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటేనే ఈ క్యాన్సర్ బారి నుండి తప్పించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య సలహాదారు పేరం రాధిక, కిరణ్, సంస్థ ప్రధాన కార్యదర్శి రవిబాబు పాల్గొన్నారు.

11న ఆర్‌పిఐ దక్షిణాది రాష్ట్రాల సదస్సు

తిరుపతి సిటీ : రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత రాష్ట్రాల సదస్సు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తిరుపతి ఉదయ్ ఇంటర్నేషనల్ హోటల్లో జరుగుతుందని సౌత్ ఇండియా ప్రెసిడెంట్ పి. అంజయ్య వెల్లడించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరుకున్నట్లుగా 'కుల, వర్గ రహిత సమాజం నిర్మించినప్పుడే సమ సమాజం సిద్ధిస్తుందని రాజ్యాధికారంతోనే సాధ్యపడుతుందని' పేర్కొన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో బలమైన రాజకీయ నిర్మాణాన్ని తలపెట్టడం, అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థులను పోటీలో ఉంచడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ముఖ్య అతిథులుగా ఆర్పిఐ జాతీయ అధ్యక్షులు దీపక్ బాహుగాణికిళ్లీ (ముంబాయి) జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ లాల్ పాటిల్ (భోపాల్)తో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అరిఫుసేన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సాదే డేవిడ్ రాజు, తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు కష్ట కుమార్, పాండిచ్చేరి అధ్యక్షులు ప్రసన్న కుమార్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు బి. హొంసమణి, కేరళ రాష్ట్ర అధ్యక్షులు అమీధాన్ పాల్గొంటారని తెలిపారు.

నేడు దేవులపల్లి అమర్ రాక

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ రెండు రోజులు జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతి రైల్వే స్టేషన్ చేరుకుని పద్మావతి అతిథిగృహంలో బస చేస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు తిరుమల చేరుకుని రాత్రి బస చేస్తారు. బుధవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని సాయంత్రం 4.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారు.

ఫిజియోథెరపీ విద్యార్థులకు అవగాహన

తిరుపతి సిటీ : స్విమ్స్ అనుబంధంగా ఉన్న కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో ఈనెల 4, 5 తేదీలలో నిర్వహించిన ఫిజియోథెరపీ విద్యార్థులకు శిక్షణ తరగతులపై అవగాహన కార్యక్రమం విజయవంతమైందని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. స్విమ్స్ ఫిజియోథెరపీ కాలేజీ పూర్వ విద్యార్థి, గీతం యూనివర్సిటీ విశాఖపట్నం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రఘువీర్, రఘు మహంత్ ప్రత్యేక శిక్షణ విధానమైన శిక్షణ తరగతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్స్ ఫిజియోథెరపీ కళాశాల పూర్వ విద్యార్థులైన తమకు ఈ కార్యక్రమానికి అనుమతి కల్పించిన డైరెక్టర్ వెంగమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి కతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ మొబిలైజేషన్ ఉపయోగాలను తెలియజేశారు. ప్రత్యేక శిక్షణ విధానంపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.

'మతపరమైన రిజర్వేషన్ స్వేచ్ఛను కల్పించండి'

తిరుపతి(మంగళం): దేశవ్యాప్తంగా ఉన్న దళిత ముస్లింలు దళిత క్రిస్టియన్లను ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర నూర్ బాష్, దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక వినతుల ఫలితంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబర్ 6న విశ్రాంత న్యాయమూర్తి బాలకష్ణన్ కమిటీని వేసిందన్నారు. బాలకష్ణన్ కమిటీ అధ్యయనం నేపథ్యంలో దళిత ముస్లింలు, దళిత క్రిస్టియన్లను జాగతి చేసి కమిటీకి నివేదికలు ఇచ్చేలా దేశవ్యాప్త పర్యటన చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి తమను ఎస్సీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరీస్ మహమ్మద్, వలి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీధర్

ప్రజాశక్తి-పిచ్చాటూరు

పిచ్చాటూరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్.శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో ఆ సంఘ ఎన్నికలు జరిగాయి. కార్యదర్శిగా ఏఎల్ఎన్ మూర్తి, కోశాధికారిగా చైతన్య , సభ్యులుగా శ్రీరాములు, హేమంత్‌కుమార్, సుబ్బరాయుడు , వేణుగోపాల్, విజయ్, వరదరాజులు, మధు, సత్య, రవి, ఉమాశంకర్‌లను నియమించారు. యూత్ ప్రెసిడెంట్‌గా నరేష్‌ను ఎన్నుకున్నారు.

క్రీడామైదానాల్లో మందుబాబుల ఆగడాలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ

బుచ్చినాయుడుకండ్రిగలోని పాఠశాల క్రీడా మైదానంలో రాత్రుల్లో నిత్యం మందుబాబుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. మైదానంలో ఉదయం , సాయంత్రం వేళల్లో పెద్దలు, వృద్ధులు, మహిళలు తమ ఆరోగ్యాలను కాపాడుకునేందుకు రోజూ వాకింగ్ చేస్తూ ఉంటారు. అలాగే సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాఠశాల క్రీడా మైదానంలో ఆడుకుంటారు. అయితే మందుబాబుల ఆగడాలతో మద్యం తాగిన సీసాలను మైదానంలో పడేయడం.. పగులగొట్టడంతో వాకర్స్, విద్యార్థులు గాయాలవుతున్నారు. ఇకనైనా పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దళితులకు ఇంటి స్థలాలివ్వాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-కేవీబీపురం

మండలంలోని కొత్తూరు దళితులకు అధికారులు స్పందించి వెంటనే ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం కేవీబీపురం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు గ్రామంలో నివసిస్తున్న దళితులకు ఇంటి స్థలాలివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గత మూడేళ్లుగా ఇంటి స్థలాల కోసం కొత్తూరు దళితులు ధర్నాలు, ఆందోళనలు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు అందినా మండలంలో వీఆర్వో ఏమాత్రం సమాధానం చెప్పడం లేదని ఆరోపించారు. తక్షణమే కొత్తూరు దళితులకు ఇంటి పట్టాలు మంజూరు చేసి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం తహసీల్దారు ద్వారకానాథ్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. స్పందించిన తహసీల్దారు వెంటనే సర్వే చేయించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మండల కార్యదర్శి నాగరాజు , నాయకులు శంకరయ్య, రాయప్ప, వరలక్ష్మి పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఫిర్యాదులు, అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరిస్తామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వారు స్వీకరించారు. 12వ వార్డు కార్పొరేటర్ ఎస్.కె.బాబు ఫోన్ ద్వారా మాట్లాడుతూ తమ వార్డులో తెలుగుగంగ లైన్ వేసారు కాని ఇంటింటికి కనెక్షన్ ఇవ్వలేదని, పద్మావతి కళ్యాణ మండపం వద్ద స్వాగతం ఆర్చ్ పాడైపోయిందని, నాగేంద్ర కుమార్ అనే వ్యక్తి నాలుగు నెలల ముందు ఇంటి కొళాయి కనెక్షన్ కు డబ్బులు చెల్లించిన ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదని చెప్పడంతో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. హరిచంద్ర శ్మశానంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, అదేవిధంగా సింగాలగుంట కరెంట్ ఆపిసు వెనుకగల అర ఎకరం భూమిని ఆక్రమిస్తున్నారనే ఫిర్యాదులపై స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామన్నారు. మరో ఫిర్యాదులో శ్రీనివాసం నుండి అన్నమయ్య మార్గ్ వెళ్లే రూట్లో తవ్వేశారని ఇంతవరకు పూడ్చలేదని చెప్పడంతో సరి చేస్తామన్నారు. అదేవిధంగా జర్నలిస్ట్ కాలనీ నుంచి మరో ఫిర్యాదులో తమ కాలనీలో రోడ్లు వేయాలని, తెలుగు గంగ లైన్ వేసినా ఇండ్లకు కనెక్షన్లు ఇవ్వలేదని చెప్పడంతో పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, లోకేష్ వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, సెక్రటరి రాధిక, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

ఆలయాల కుంభాభిషేకానికి ఏర్పాట్లు చేయండి : జేఈవో

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

జమ్ము, చెన్నై, రంపచోడవరం, సీతంపేటల్లో టీటీడీ నిర్మించిన ఆలయాల కుంభాభిషేకాలు వచ్చే ఏడాది మార్చి నుంచి మే లోగా ఉంటాయని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. సంబంధిత అధికారులు ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టీటీడీ పరిపాలన భవనం లోని సమావేశ మందిరంలో సోమవారం ఆయన ఇంజినీరింగ్, ఆలయాల డిప్యూటీ ఈవో లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మం మాట్లాడుతూ, నిర్మాణం పూర్తి అయిన ఆలయాల కుంభాభిషేకానికి ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలన్నీ పంపాలని సూచించారు. కుంభాభిషేకంకు ఏవైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులను సమన్వయం చేసుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంటే వెంటనే తెలియజేయాలని ఆయన చెప్పారు. జమ్ము ఆలయానికి సంబంధించి వాటర్ పైప్ లైన్ నిర్మాణం, గార్డెనింగ్ పనుల్లో వేగం పెంచాలని జేఈవో సూచించారు. సెక్యూరిటీ, శ్రీవారి సేవకుల ఏర్పాటుకు సబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ ఆవరణంలో బ్యాంకు శాఖ ఏర్పాటు విషయం పరిశీలించాలన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం అభివద్ధి పనుల పురోగతిపై చర్యలు తీసుకోవాలని సిఈ నాగేశ్వరరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ సత్యనారాయణ, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, డిఎఫ్ఒ శ్రీనివాస్ పాల్గొన్నారు.

టిటిడి డీఈవో భాస్కర్‌రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తూ ప్రస్తుతం తితిదే విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌రెడ్డిని సోమవారం ఘనంగా సన్మానం చేశారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భాస్కర్‌రెడ్డి కళాశాలలో అధ్యాపకులుగా.. ప్రిన్సిపల్‌గా దాదాపు తొమ్మిది సంవత్సరాలు పనిచేశారన్నారు. డిగ్రీ కళాశాలను ఎంతో అభివద్ధి చేశారన్నారు. కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువ, పూలమాలలతో సన్మానించారు. తితిదే డీఈవో భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తాను ప్రిన్సిపల్‌గా ఉన్నప్పుడే నాక్ మంచి ర్యాంకు సాధించామని.. అధ్యాపకుల సహకారంతో కళాశాలలో మంచి క్రమశిక్షణను నెలకొల్పామన్నారు. అధికారులు.. మంత్రి ఆర్కే రోజా సహకారంతో కళాశాలను ఎంతో అభివద్ధి చేశామన్నారు కార్యక్రమంలో నరసింహులు, తిరుమలయ్య, వాణిశ్రీ , వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య , వీరయ్య, నరసింహులు, వెంకటకష్ణయ్య, అధ్యాపకులు, పదవీ విరమణ చెందిన ప్రిన్సిపల్ రాజేంద్రనాయుడు, రవివర్మ పాల్గొన్నారు.

చిట్టత్తూరులో చెరువుల ఆక్రమణ

ప్రజాశక్తి -తొట్టంబేడు

తొట్టంబేడు మండలం చిట్టత్తూరు వద్ద కొంతమంది అక్రమార్కులు చెరువులను ఆక్రమిస్తున్నారు. చిట్టత్తూరు సమీపంలో చిన్నచెరువు, పెద్ద చెరువు ఉన్నాయి. గతంలో ఈ చెరువులు ఆక్రమణకు గురికావడంతో పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఇందుకు స్పందించిన అధికారులు ఆక్రమణలు తొలగించి కంచె ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల కొంతమంది ఈ కంచెలు తొలగించి యథేచ్చగా ఆక్రమణలు చేస్తున్నారు. చెరువుల్లో ఇప్పటికే పెద్ద మొత్తంలో ఆక్రమణ జరిగింది. ఇక కాళంగి రోడ్డు నుంచి చిట్టత్తూరు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు జరుగుతున్నాయి. ఈ ఆక్రమణలపై చిట్టత్తూరు సర్పంచ్ కష్ణమూర్తి గత నెలలో నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయినా ఇంతవరకు అధికారులు ఆక్రమణలు తొలగించలేదు. ఉన్నతాధికారులైనా స్పందించి ఈ చెరువుల్లో ఆక్రమణలు తొలగించాల్సి ఉంది.

మహిళలపై కక్ష సాధింపు తగదు

ప్రజాశక్తి-గూడూరు:

తిరుపతి పార్లమెంటు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉషాపై అన్యాయంగా కేసులు పెట్టడం దారుణమని.. త్వరలోనే జగన్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చంద్రిత అనే అమ్మాయి కనిపించకపోతే తల్లిదండ్రులు చక్రాల.ఉషని న్యాయం చేయమని కోరగా.. ఓ మహిళగా ఆమె బాధిత కుటుంబానికి అండగా నిలిచి న్యాయం కోసం పోరాడితే ఆమెతోపాటు టీడీపీ నాయకులపై అన్యాయంగా కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇకనైనా తీరు మార్చుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

9న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ, రణధీరపురం గ్రామ పంచాయితీల్లో రక్తదానం, అన్నదానం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సప్తగిరి కాలనీ పంచాయతీ ఉప సర్పంచ్ వసంతు అశోక్ కుమార్ రెడ్డి, రణధీరపురం పంచాయతీ వైసిపి ఇంచార్జి పీఎం లక్ష్మీనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, నవ రత్నాలు, నవ మోసాలు చేస్తూ ఎ ా ల న సాగి న స్తు న్నా ర ని న గ ి రి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ అన్నారు. సోమవారం వడమాలపేట మండలం వడమాల పంచాయతీలో 'మీ కోసం-మీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. కరెంటు ఛార్జీలు పెంచి వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపారని, చివరకు చెత్తపైన పన్ను వేసి వసూలు చేస్తున్న దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ అని విమర్శించారు. ప్రజల కష్టాలు తీరాలంటే తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : 8-119, రాయల్ నగర్, ఆర్.సి. రోడ్డు, తిరుపతి.
- # 1-238/1, ఆర్.కె. కాంప్లెక్స్, సి.వి.ఆర్.ఎం. డిగ్రీ కాలేజి ఎదురు, వెంకటగిరికోట.
- ఫస్ట్‌ఫ్లోర్, డిఆర్‌సి కాంప్లెక్స్,ఆర్ఆర్ స్ట్రీట్, మదనపల్లి.
- ఫస్ట్‌ఫ్లోర్, బజార్‌స్ట్రీట్,న్యూపేట్, రామ్మూర్తి స్వీట్‌షాప్ ఎదురు, పలమనేరు.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25.11.2022 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1384.59 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

IN THE COURT OF THE IV ADDL DISTRICT JUDGE TIRUPATI
I.A.NO.189/2021 AND I.A.NO:1,2,3/2022
O.S.NO. 7/2015

K.Reddappa Naidu .....Petitioner
vs
V.Madhavilatha and others ... Respondents

Notice to the Respondant No.26

K.Prasanna kumar s/o K.Jab,D.NO. 24/D, West colony, C.R.S. Quarters.settipalli post, Tirupati urban mandal, tirupati District.

పై తెలిపిన పిటిషన్ I.A.NO.189/2021 AND I.A.NO:1,2,3/2022 లో26 వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం తేది 23-12-2022 న ఉదయం 10.30 గంటలకు కె.ప్రసన్న కుమార్ అనే 26 వ రెస్పాండెంటు **IV Addl Dt Judge** కోర్టులో హాజరై సమాధానం చెప్పుకోవలసినదిగా కోర్టు వారు వాయిదా వేసి యున్నారు. హాజరు కాని యెడల నీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది 23-12-2022

ఇట్లు
శ్రీ.పి.ప్రభాకర నాయుడు
అడ్వకేట్,తిరుపతి.

లారీ ఢీకొని యువకుడి మృతి

ప్రజాశక్తి-కేవీబీపురం

ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన కేవీబీపురం మండలం ఆరె సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. పిచ్చాటూరు నుంచి వెళుతున్న లారీ శ్రీకాళహస్తి నుంచి వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో పుత్తూరులోని ఎన్‌జీవో కాలనీకి చెందిన కేశవులు కుమారుడు డి.విక్రం(29) అక్కడికక్కడే మతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీల్ తెలిపారు.

తలకోనలో కార్తీక పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి- యర్రావారిపాలెం

ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. స్వామివారికి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నాభిషేకం, సాయంత్రం ప్రదోష కాలంలో కార్తీక దీపోత్సవం, సత్యనారాయణ వ్రతం, శాస్త్రోక్తంగా చేపట్టారు. కార్యక్రమంలో పాలకమండలి ఛైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి జయకుమార్ పాల్గొన్నారు.

'సత్యవేడు' నియోజకవర్గంలో సీఎం కప్ క్రీడాపోటీలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ

సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో సీఎం కప్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు క్రీడాపోటీల ఇన్‌ఛార్జి, పీఈటీ కిషోర్ కుమార్ తెలిపారు. 18 ఏళ్లకు పైబడిన యువతీ యువకులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనవచ్చని.. ఈనెల 11న వాలీబాల్ పోటీలను వరదయ్యపాళెంలోని విజ్ఞానజ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఉంటాయన్నారు. 12న సత్యవేడులోని జూనియర్ కళాశాలలో క్రికెట్, షటిల్ పోటీలు ఉంటాయన్నారు. వివరాలకు ఫోన్ నంబరు 8121081089 ను సంప్రదించాలని కోరారు.

జగనన్న కాలనీలో పనులు వేగవంతం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

మండలంలోని రామకష్ణాపురం పంచాయతీలోని జగనన్న కాలనీలో సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టారు. వైసీపీ నాయకులు దేవేంద్రరెడ్డి తమ పంచాయతీలో మంజూరైన గృహనిర్మాణాలకు తమ సహకారం అందిస్తామని.. వెంటనే పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో రామకష్ణాపురం పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

అఖిల్‌కు రూ.50 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గూడూరు

ప్రమాదంలో గాయపడి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అఖిల్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్డీవో కిరణ్ కుమార్ చేతుల మీదుగా సోమవారం రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యుల సహాయ సహకారాలతో రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు బండి ధనుంజయరెడ్డి, గోపాల్ రెడ్డి , రాంప్రసాద్, సుబ్రహ్మణ్యం, నాగులు, బొమ్మిడి శ్రీనివాసులు, వాసు గౌడ్ పాల్గొన్నారు.

వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : బియ్యపు

ప్రజాశక్తి-రేణిగుంట

వైసీపీతోనే రాష్ట్రాభివద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కరకంబాడి గ్రామస్థులతో ముచ్చటించి వారికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. లేదా అడిగి తెలుసుకున్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి , పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సుభాన్‌రాజా, ఇన్‌ఛార్జి ఎంపీడీవో హరిబాబు, వీఆర్వో కష్ణపిళ్లై తదితరులు పాల్గొన్నారు.

పేదలకు యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు

గొల్లపల్లి గ్రామంలోని విందోటి సౌజన్య రెడ్డి పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్టీసీ డ్రైవర్ బుజ్జా మోహన్ కుమార్తె సుకన్య, అల్లుడు సురేష్ దాతత్వంతో సోమవారం మనువడు సువర్ శరవనణ్ చేతుల మీదుగా రెండు జతలు యూనిఫాం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనాలో ఉంటున్న తమ పిల్లలు పేద విద్యార్థులకు సాయం చేసేందుకు ముందుంటారన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ దానం జయలక్ష్మి, ప్రిన్సిపల్ దానం సురేంద్రబాబు, ఉపాధ్యాయులు చెంచమ్మ, విజయ, కారుణ్య, గౌతమి పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్యప్రదర్శన

ప్రజాశక్తి-గూడూరు: హైదరాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో గూడూరు చిన్నారుల నత్య ప్రదర్శన కూచిపూడి, భరత నాట్యం కళలకు ప్రోత్సాహంగా తిరుపతి జిల్లా గూడూరు చిన్నారులకు నత్య విభాగంలో సోమవారం నాట్యకిరీటి అవార్డుల ప్రదానం జరిగింది. నాట్యంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు నాట్యకిరీటి అవార్డులను ప్రదానం చేశారు. ఉత్తమ నత్య ప్రదర్శనలు చేయిస్తున్న నత్య గురువు పిండి మల్లిక- వెంకయ్య దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజయ మాధవి సేవ సాంస్కతిక అకాడమీ ఛైర్మన్ విజయ, మాధవి, కిషోర్, గూడూరు కు చెందిన జి.స్వాతి, వై.వినీల, ముచ్చెలి, అనూష, శ్రీనివాసులు, కల్పన, మోహన్‌శర్మ, స్వప్న, గురులక్ష్మి, గాయత్రి, లక్ష్మి, ప్రియాంక, శారద, ఆర్.వంశీకష్ణ, శిరీష, శశీ యాదవ్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: లైంగిక వేధింపులపై మహిళలు ధైర్యంగా సంబంధిత అధికారులకు, తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయాలని శ్రీకాళహస్తి సీడీపీవో శాంతి దుర్గ సూచించారు. పట్టణంలోని కైకాల వీధి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం మత్తు పదార్థాలు-విద్యార్థినుల అక్రమ రవాణాపై న్యాయ సలహా మండలి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు మానవ విధులు, హక్కులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై టీచర్లకు, పోలీసులకు, పారా లీగల్ వాలంటీర్లతో తమకు తెలియజేయాలని సూచించారు.

డీఆర్‌డీవో ఛైర్మన్ సతీష్‌రెడ్డికి స్వాగతం

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట విమానాశ్రయంలో సోమవారం డీఆర్‌డీవో ఛైర్మన్ సతీష్‌రెడ్డికి సోమవారం ఘన స్వాగతం లభించింది. జిల్లా పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చిన ఆయనకు కలెక్టర్ వెంకటరమణారెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

IN THE COURT OF THE III ADDL DISTRICT& SESSIONS JUDGE-TIRUPATI
I.A.NO.261 OF 2018
A.S. NO. 75 OF 2018

Nalam Prakasham ...Petitioner/Appellant
Vs.
Smt. Sukul Yasoda and 4 Others. ...Respondents/Respondents

NOTICE

To,
The Respondent No.5:-
C.Suseela, W/o Late Chella Uma Maheswara Rao, R/o D.No.2-94/1, M.R.Palle, Tirupati, Tirupati District.

Take Notice that the Petitioner/ Apellant have filed application u/ order 39 rule 1 and 2 Sec 151 of C.P.C. Due to death of your husband R-3 (Challa Umamaheswara Rao) You have added as R-5. If you have got any objection you may appear before this Court at 10-30 A.M. on 15-11-2022 either in person or through an advocate and file you Objection. If you fail to do so. The matter will be decided exparte.

//By Order of the Honorable Court//
N.PRABHAKAR, B.Com.,B.L.,
Advocate for Appellant,
TIRUPATI. Cell: 8790944073.

IN THE COURT OF THE III ADDL DISTRICT& SESSIONS JUDGE-TIRUPATI
A.S. NO. 75 OF 2018

Nalam Prakasham ...Appeilant
Vs.
Smt. Sukul Yasoda and 4 Others. ...Respondents

APPEAL NOTICE

To Respondent No.5:-
C.Suseela, W/o Late Chella Uma Maheswara Rao, R/o D.No.2-94/1, M.R.Palle, Tirupati, Tirupati District.

Take Notice that the Apellant have filed the above appeal A.S.No. 75/2018 in the above Honorable Court against the Decree & Judgment in 438/2014 on the file of I Adll Junior Civil Judge, Tirupati. Due to to death of your husband R-3 (Challa Umamaheswara Rao) You have added as R-5 in the above Appeal. If you have got any objection you may appear before this Court at 10-30 A.M. on 15-11-2022 either in person or through an advocate and file you Objection. Ifyou fail to do so. The matter willbe decided exparte.

//By Order of the Honorable Court//
N.PRABHAKAR, B.Com.,B.L.,
Advocate for Appellant,
TIRUPATI. Cell: 8790944073.